పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

మాట్లాడుతున్నఉ పాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 9 : రాష్ట్ర ప్రభుత్వం టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేడీఆర్ శిశు మందిరంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తపస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతురావు, జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు కరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామోదర్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, వరప్రసాద్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ శ్రీనివాస్‌జీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, మార్చి 9 : మండలంలోని అమడబాకులకు చెందిన శ్యాంసుందర్ రెడ్డి మృతిచెందడంతో విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శ్యాంసుందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, నాయకులు ప్రశాంత్, శ్రీను, హర్షవర్ధన్‌రెడ్డి, రాము, బుచ్చన్న, కొల్లంపల్లి తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

పులికల్‌లో కబడ్డీ క్రీడాకారులతో నాయకులు, గ్రామస్తులు

అయిజ, మార్చి 9: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు అన్నారు. శనివారం మండలంలోని పులికల్‌లో మహాశివరాత్రి, రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన పులికల్ ప్రీమియర్ లీగ్ కబడ్డీ సీజన్ -2 పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిన్నహన్మంతు, నాయకులు గోవర్ధన్, కిశోర్, వెంకటేశ్, నూర్ అహమ్మద్, తిమ్మప్ప పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌కు సన్మానం

మురళీధర్‌నుస న్మానిస్తున్నఅం తర్జాతీయమా నవ హక్కుల సంఘం నేతలు

వనపర్తి టౌన్, మార్చి 9 : రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్‌ను శనివారం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీటీ శ్యామ్, విశ్వంబాబు, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు బాలముకుంద, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించాలి

పాన్‌గల్, మార్చి 9 : కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించాలని సీహెచ్‌సీ రామయ్య అన్నారు. శనివారం మండలంలోని పీహెచ్‌సీలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు కుష్టువ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి లెప్రే అనే బ్యాక్టీరియా ద్వారా చర్మానికి, నరాలకు సోకుతుందని తెలిపారు. కుష్టువ్యాధి మచ్చలు సహజ రంగు కంటే రంగు ఎక్కువ కలిగి ఉండి, మచ్చపై స్పర్శ ఉండదని తెలిపారు. ఈనెల 24వరకు గ్రామా ల్లో ఇంటింటా తిరిగి కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించాలని కోరారు. సమావేశంలో వైద్యసిబ్బంది మైథిలి, నాగరాజు, శ్రీకాంత్, సంతోషమ్మ, సుమనశ్రీ పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

అమరచింత, మార్చి 9 : నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో శక్తివంచన లేకుండా పనిచేసి రాణించాలని మాజీ మంత్రి డీకే అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శనివారం మహిళా సంఘాల సభ్యురాళ్లు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజా సంఘాల్లో ఉత్తమ సేవలందించిన మహిళలను శాలువా, పూలమాలతో సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861-All

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

జ్యోతిదర్శనం..సక లపా పహరణం

• కనులపండువగా జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి కల్యాణం • నింగికెగిసిన శివజ్యోతి • తన్మయత్వం చెందిన భక్తులు

జోగుళాంబ ఆలయంలో భక్తులకు తాలిబొట్టును చూపుతున్న అర్చకులు

అలంపూర్ క్షేత్రంలోని ంగికెగుస్తున్న ఆకాశ జ్యోతి

అలంపూర్, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివజ్యోతిని దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. శివజ్యోతి దర్శనం కోసం సుధూర ప్రాంతాల నుంచి భక్తయాత్రికులు అలంపూర్ క్షేత్రానికి తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం శిఖరభాగం నుంచి శివస్వాములు, భక్తులు శుక్రవారం మధ్యరాత్రి ఆకాశ జ్యోతిని ఎగరవేశారు. జ్యోతిని కనులారా చూసిన భక్తులు పరవశించిపోయారు. ఓం నమఃశివాయ మంత్రం జపించారు. అంతకుముందు పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వందలాది మహిళలు, శివస్వాములు, భక్తులు మేళ తాళాలు, నందికోల సేవతో శివజ్యోతిని పురవీధుల్లో ఊరేగిస్తూ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం చేరుకున్నారు. జ్యోతిదర్శనం కోసం భక్తులు ఎంతగానో ఎదురు చూశారు. శివస్వాములు సైతం జ్యోతిదర్శనం తర్వాతనే మాల విసర్జన చేశారు. కొన్నేండ్లుగా ఆకాశ జ్యోతి దర్శన కార్యక్రమం కొనసాగుతుంది. ఇదిలా ఉండగా బాలబ్రహ్మేశ్వర ఆలయంలో రాత్రి 9గంటల నుంచి యమ పూజలు కొనసాగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలో అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులు జాగారం చేసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. తెల్లవారుజామున ఆదిదంపతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున నిర్వహించిన జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరుల కల్యాణోత్సవంలో బండి శ్రీనివాస్ దంపతులు, ఆలయ ఈవో పురేందర్‌కుమార్ దంపతులు, ఆలయ ధర్మకర్త వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి కల్యాణాన్ని పండితులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించారు. కల్యాణ వైభోగాన్ని భక్తులు కనులారా తిలకించారు. స్వామి, అమ్మవారిపై ముత్యాల తలంబ్రాలు పోశారు.

మల్లికార్జునుడి రథోత్సవం .. రమణీయం

అయిజ, మార్చి 9: భ్రామరి సమేత మల్లికార్జునుడి రథోత్సవం రమణీయంగా సాగింది. భాజాభజంత్రీలు .. మేళ తాళాలు .. భజన కీర్తనలు .. పటాకుల శబ్దాలు.. భక్తుల శివ నామస్మరణ మధ్య రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సింధనూరులో భ్రామరీ సహిత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవంపై అధిష్టించిన ఆది దంపతులు భక్తులను కటాక్షించారు.

సింధనూర్‌లోమ ల్లికార్జునుడిర థోత్సవంలోభ క్తులు

వేద పండితులు రథాంగ హోమం నిర్వహించారు. అనంతరం భక్తుల శివ నామస్మరణలు మార్మోగుతుండగా రథోత్సవం పురవీధుల గుండా సాగింది. రథోత్సవాన్ని రంగురంగుల విద్యుద్దీపాలంకరణ, కొబ్బరి ఆకులు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం ఆలయంలో నిత్యపూజలు చేశారు. శివుడికి రుద్రహోమం నిర్వహించారు. అలాగే మున్సిపాలిటీలోని పర్ధిపురంలోని మల్లికార్జునుడి రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా గుంతరామలింగేశ్వరుడి కల్యాణం

అయిజ, మార్చి 9: అయిజతోపాటు ఉత్తనూరు, పులికల్, సింధనూరు, ఉప్పల, పర్ధిపురం తదితర గ్రామాల్లో శనివారం తెల్లవారు జామున 12:15 గంటలకు శివ పార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణానికి భక్తులు అధికంగా తరలివచ్చి కనులారా వీక్షించి తన్మయత్వం చెందారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని భ్రమరాంబిక, గుంతరామలింగేశ్వరాలయం, నీలకంఠేశ్వరాలయం, బోయపేటలోని ఈశ్వరాలయం, బలిజపేటలోని శివాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్ర శివరామాలయం, టీచర్స్ కాలనీలోని శివరామాంజనేయస్వామి ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం జరిపించారు. మండలంలోని ఉత్తనూరులోని భీమలింగేశ్వరాలయం, పులికల్ రామలింగేశ్వరాలయం, ఉప్పల రామలింగేశ్వర స్వామి, పర్ధిపురంలోని శివాలయాల్లో కల్యాణం కమణీయంగా జరిపించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర శివరామాలయంలో జరిగిన కల్యాణంలో ఎస్సై విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

బిజ్వారంలో నందికోల సేవ

మల్దకల్, మార్చి 9: మండలంలోని బిజ్వారం భీమేశ్వర ఆలయంలో శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి నందికోల సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులేగాక ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి వేడుకను తిలకించారు. రాత్రి మొదలు పెట్టిన నందికోల సేవ శనివారం ఉదయం వరకు కొనసాగింది. అనంతరం ప్రజలు స్వామివారికి టెంకాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకొన్నారు. అలాగే గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఆదివారం రెండు ఎద్దుల గిరక పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో బిజ్వారం, దాసరిపల్లి, మేకలసోంపల్లికి చెందిన ఎద్దులు మాత్రమే పాల్గొనాలని కోరారు. మొదటి విజేతకు రూ.12వేలు, రెండో విజేతకు రూ.10వేలు, మూడో విజేతకు రూ.8 వేలు, నాలుగో విజేతకు రూ.6వేలు, ఐదో విజేతకు రూ.4 వేలు, ఆరో విజేతకు రూ.2వేలు నగదును దాతల నుంచి అందజేస్తామని పేర్కొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కొత్తకోట, మార్చి 9 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో గల శ్రీ దత్త కోటిలింగేశ్వర ఆలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకొని లింగోద్భవ కాలంలో 151 కలశాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నందికోళ్ల సేవ చేపట్టి తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు శేఖరయ్య, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శివుడికి ప్రత్యేక పూజలు

చిన్నంబావి, మార్చి 9 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని గూడెం ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివారిని గ్రామంలోని పలు వీధులగుండా ఊరేగింపు చేపట్టారు. ఆలయ నిర్వాహకుడు శివసాగర్, గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

గూడెంలో ఊరేగిస్తున్న గ్రామస్తులు



జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామికి తలంబ్రాలు పోస్తున్న పాలకమండలి సభ్యులు, అలంపూర్ క్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు

కానాయపల్లిలో కల్యాణంని ర్వహిస్తున్న భక్తులు



భ్రమరాంబిక,గుం తరామలింగేశ్వరుడి కల్యాణంజ రిపిస్తున్న వేద పండితులు

గుంత రామలింగేశ్వరాలయం కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

అలంపూర్‌లోశి వస్వాములుఊ రేగింపుగా తెచ్చిన శివజ్యోతి

వ్యక్తి ఆత్మహత్య

మానవపాడు, మార్చి 9: మద్యానికి బానిస కావడంతో అనారోగ్యం పాలైన వ్యక్తి జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కొర్విపాడులో చోటుచేసుకున్నది. ఎస్సై చంద్రకాంత్ కథనం ప్రకారం.. మండలంలోని కొర్విపాడుకు చెందిన మల్లన్న మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆరోగ్యం క్షీనించింది. జీవితంపై విరక్తి చెంది ఈనెల 7వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు ఇంటికి చేరుకుని కర్నూలు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందినట్టు తెలిపారు. భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుడిసె దగ్ధం: కాడెద్దు మృతి

ధరూరు, మార్చి 9: గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించడంతో పశుగ్రాసం, కొట్టం, కాడెద్దు మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తెలుగు రంగన్న వ్యవసాయ పొలం వద్ద పశుగ్రాసానికి శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. పశుగ్రాసానికి ఆనుకొని పశువుల కొట్టం ఉండడంతో మంటలు వ్యాపించి కొట్టం పూర్తిగా కాలిపోయి, అందులో కట్టేసిన కాడెద్దు కూడా మంటల్లో చిక్కుకుని అగ్నికి ఆహుతైంది. రూ.లక్షా20వేల నష్టం వాటిల్లినట్లు రంగన్న వాపోయాడు.

అయోధ్య ప్రసాదం పంపిణీ

పాన్‌గల్, మార్చి 9 : మండలంలోని చిక్కేపల్లిలో బీజేపీ నాయకుడు వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం అయోధ్య రామయ్య లడ్డూ, ప్రసాదాలను ప్రజలకు పంపిణీ చేశారు. భక్తులు సేవాభావాన్ని కలిగి ఉండాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో రాముడు, రాజు, రవీందర్, నరసింహస్వామి, భాను, శ్రీకాంత్, పబ్బతి, శివ తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ సీఐగా రత్నం

వడ్డేపల్లి, మార్చి 9: శాంతినగర్ సీఐగా రత్నం శనివారం బాధ్యతలు చేపట్టారు. కొత్తకోట నుంచి బదిలీపై వచ్చారు. ఇటీవల స్వల్పకాలం బాధ్యతలు చేపట్టిన సీఐ ప్రదీప్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ రత్నం, ఎస్సై సంతోష్‌ను ఎంఐఎం తాలూకా అధ్యక్షుడు కలీముల్లా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

చిన్నంబావి, మార్చి 9 : అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతిచెందిన ఘటన వెలగొండలో శనివారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయికిషన్(35) హైదరాబాద్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. సొంత పనుల కోసం మూడు రోజుల కిందట వెలగొండకు వచ్చాడు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఇంట్లోనే నిద్రపోయాడు. శనివారం ఉదయం సాయికిషన్ ఎంత సమయమైన బయటికి రాకపోవడంతో చుట్టుపక్కల వారు ఇంట్లోకి వెళ్లి చూడగా, ఎంతకీ కదలిక లేకపోవడంతో మృతిచెందినట్లు తెలిపారు. కాగా, సాయికిషన్‌ను భుజంపై పాముకాటు ఉన్నట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్సై రమేశ్‌ను వివరణ కోరగా, ఎలాంటి సమాచారం అందలేదని చెప్పారు.

షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

• వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, మార్చి 9 : మహిళలు, యువతులు, బాలికలను ఆకతాయిల నుంచి రక్షణ కల్పించడమే షీటీం ప్రధాన లక్ష్యమని వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి అన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు, షీటీంలు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్‌కు ఫిబ్రవరిలో 5 ఫిర్యాదులు రాగా, మూడు ఈపీటీ కేసులు బుక్ అయ్యాయని, 15 మంది నిందితుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చామని, 8 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. చిన్నపిల్లల రక్షణలో పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. 6303923211 లేదా 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని, వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

పాన్‌గల్, మార్చి 9 : మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న సీసీరోడ్డు పనులను పంచాయతీరాజ్ ఏఈ రమణ, వర్క్‌ఇన్ స్పెక్టర్లు అనిల్, నాగరాజు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రేమ్‌కుమార్, బ్రహ్మయ్య, నిరంజన్‌యాదవ్ చందు పాల్గొన్నారు.

యోగా టీం కోచ్‌గా సుగుణ

వనపర్తి టౌన్, మార్చి 9 : జాతీయ యోగా ఛాంపియన్‌షిప్ కోచ్‌గా వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ యోగా గురువు సుగుణ ఎంపిక కావడం అభినందనీయమని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 11 నుంచి 13వరకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమ్రోహాలో జరిగే జాతీయ యోగా ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం టీంకు ఆమెను కోచ్‌గా ఎంపికచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ఓంకార్, నారాయణరెడ్డి, జనజ్వాల, చంద్రశేఖర్, సత్తార్, చెన్నపద్మ, శ్రీనివాస్, నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ పోటీలకుఎం పికైనటీ ంతో కోచ్ సుగుణ

ఆరోపణలు చేస్తే సహించేది లేదు

వనపర్తి, మార్చి 9 : నాగవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మధుసూదన్‌రెడ్డి తల్లిలాంటి పార్టీ, మాజీ మంత్రిని మోసం చేసిందే కాకుండా తిరిగి పార్టీ తనని మోసం చేసిందని మాట్లాడడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ నాయకుడు, నాగవరం మాజీ సర్పంచ్ సుధాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో సహకార సంఘం ఎన్నికల్లో మధుసూదన్‌రెడ్డి డైరెక్టర్‌గా నిలబడేందుకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అవకాశం కల్పించి చైర్మన్ పదవి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ డైరెక్టర్ పదవిని రెండున్నరేండ్లు ఒకరు మరో రెండున్నరేండ్లు మరొకరు ఉండాలని ఒప్పందం చేసుకొని, నేడు ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి తిరిగి బీఆర్ఎస్ పైనే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌లో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ చిన్నారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, నాగవరం బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆస్తిపన్ను వసూలు

అయిజ, మార్చి 9: పట్టణంలో ఆస్తిపన్ను వసూలు వేగవంతం చేశారు. కమిషనర్ సత్యబాబు ఆదేశాల మేరకు బిల్ కలెక్టర్లు ఇంటింటికీ వెళ్లి పన్ను వసూలు చేస్తున్నారు. ఈనెల చివరి నాటికి వంద శాతం పన్ను వసూలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. పాత బకాయిలపై 90 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించడంతో పెండింగ్ పన్నులు చెల్లించాలని ప్రజలకు సూచిస్తున్నారు. శనివారం పట్టణంతోపాటు మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల, పర్ధిపురంలో బిల్ కలెక్టర్లు ఆస్తిపన్ను వసూలు చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు అడివన్న, ఆంజనేయులు, నరేశ్, వీరేశ్, గిరిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.